ప్రాచీన భారతదేశంలో అమానుషమైన శిక్షలు

శ్రీ రామ్‌గోపాల్ విజయవర్గియ

హిందూమత సిద్ధాంతాలలోను, రాజనీతిలోను నేరస్తులను శిక్షించే విషయంలో రకరకాల విధానాలను పేర్కొనడం జరిగినా, ముస్లిం కాలంలో ఈ శిక్షల తీవ్రత కనీవిని యెరుగని స్థాయికి చేరింది. దేశద్రోహంవంటి నేరాలకు పాల్పడిన వ్యక్తికి విధించవలసిన శిక్షలను గురించి ప్రాచీన నాయనీతిజ్ఞులు హిందూ న్యాయశాస్త్ర గ్రంథాలలో స్పష్టంగా వివరించారు. ఎత్తైయిన ఇంటి కప్పు నుంచి క్రిందకు త్రోయడం, నూనెలో ముంచిన గుడ్డను నేరస్తునికి చుట్టబెట్టి నిప్పు ముట్టించడం, సజీవదహనం చేయడం, నేరస్తుని చుట్టూ గోనె కట్టి సజీవ సమాధి చేయడం వంటి అమానుష విధానాలు ప్రాచీన గ్రంథాలలో పేర్కొనబడ్డాయి. బౌద్ధుల జాతక కథలను, జైనమత సాహిత్యాన్ని పరిశీలిస్తే బౌద్ధభిక్షువులు, జైన సన్యాసులు ఎంత కఠిన శిక్షలను అనుభవించారో స్పష్టమవుతుంది. సాధువు ఎవరైనా దొంగతనానికి పాల్పడితే అతడిని సజీవదహనం చేసేవారు. కాళ్ళు, చేతులు నరికివేయడం, కంటి గ్రుడ్లను పెరికివేయడం, నాలుక కోసివేయడం వంటివి కూడా సాధారణ శిక్షలుగా చలామణి అయ్యేవి.

హిందూయుగం అనంతరం అధికారానికి వచ్చిన ముస్లిం పాలకులు కూడా నేరస్తులకు ఇటువంటి తీవ్రశిక్షలను విధించే సంప్రదాయన్నే కొనసాగించారు. నేరస్తులను త్రాచుపాములచే కరపించడం, ఎర్రగా కాల్చిన ఇనుపకడ్డీలతో నేరస్తునికి వాతలు పెట్టి హింసించడం, శరీరంలో గాట్లు పెట్టి వాటిలో ఉప్పు, కారం దట్టించడం వంటి అమానుష శిక్షలను మహమ్మదీయ పాలకులు విధించేవారు. తుగ్లక్ కాలంలో మనదేశాన్ని సందర్శించిన ప్రముఖ ముస్లిం యాత్రికుడు ఇబన్ బటూటా ఇటువంటి దారుణ శిక్షలను గురించి తాను వ్రాసిన గ్రంథంలో ప్రస్తావించాడు. దేశద్రోహనేరంపై ఇద్దరు మౌల్వీలను మహమ్మద్‌బిన్‌తుగ్లక్ ఎర్రగా కాల్చిన ఇనుప కడ్డీలతో శరీరమంతా వాతలు వేయించినట్లు బటూటా పేర్కొన్నాడు. శిరచ్ఛేదం అన్నది తుగ్లక్ హయాంలో సర్వసాధారణమైన శిక్షగా వుండేది. వివిధ నేరాలకు తలలు నరుకబడినవారి 310 తలలను తుగ్లక్ తన భవన సింహద్వారపు గుమ్మానికి వ్రేలాడగట్టించేవాడట. తుగ్లక్ హయాంలో గట్టిగా నవ్వినా, స్థానిక నియమాలను అతిక్రమించినా తలకొట్టించడం జరిగేది. రాజద్రోహనేరానికిగాను ఒక నవాబును తుగ్లక్ ఏనుగుతో త్రొక్కించిన సంఘటనను కూడా ఈ యాత్రికుడు వర్ణించాడు.

అక్బరు కాలంలో....

మొగల్ చక్రవర్తులలో చాలా ఉదారుడుగా పేరు పొందిన అక్బరు కాలంలో సాధారణ నేరాలకు కూడా కఠిన శిక్షలను విధించడం జరిగేది. నేరస్తుని చేతులపై బరువైన దూలాలను వుంచి, ఆ తరువాత తల నరికివేయడం ఒక శిక్షగా వుండేది. తలను ఏనుగులచేత త్రొక్కించడం, కంఠంవరకు గోతిలో పూడ్చి శిరస్సుమాత్రం నేలపైకి కన్పించేటట్టు చేసి గుర్రాలచేత ప్రాణం పోయే వరకు త్రొక్కించడం కూడా శిక్షలుగా చాలా కాలంపాటు చెలామణి అయ్యాయి. ఔరంగజేబు పాలనలో ఈ శిక్షలు మరీ అమానుషరూపాన్ని ధరించాయి. ఈ శిక్షా సంప్రదాయాలే 19వ శతాబ్దం వరకు కొనసాగాయి. చోటా పాలకులు చిన్న చిన్న నేరాలకు కూడా ఈ అమానుష శిక్షలనే విధిస్తూ వుండేవారు. నేను స్వయంగా చూడడం తటస్థించిన కొన్ని శిక్షలను ఈ క్రింద పేర్కొంటాను.

రాజస్థాన్‌లోని సవాయ్ మధుపూర్‌కు 20 మైళ్ళ దూరంలో ఠికానా అనే ఒక గ్రామం వుంది. 1928 లో మా నాన్నగారు అక్కడ ఓవర్సీరుగా పనిచేసేవారు. ఆ గ్రామంలో ఒక వ్యక్తిని ఠికానా పాలకుడు వేపచెట్టుకు తల క్రిందుగా వ్రేలాడగట్టి క్రిందమంటలు వేయించాడు. ఆ మంటలకు ఆహుతై నిస్సహాయంగా ఆ వ్యక్తి ఘోర మరణం పొందేటట్టు చేయడం ఈ శిక్ష వుద్దేశ్యం. ఈ వ్యక్తి చేసిన నేరం ఏమిటంటే అచ్చితంగా ఏదీ లేదనే చెప్పాలి. ఈ వ్యక్తికి ఒక కోడలువుంది. ఆమె కదలినప్పుడల్లా ఆమె వద్దనున్న ఒక ఆభరణం మృదుమధురమైన శబ్దాలను చేస్తూవుండేది. ఠికాణా ఠాకూర్ ఈ ఆభరణాన్ని తనకివ్వమని కోరగా, ఆ ఇంటిపెద్ద నిరాకరించాడు. అదే అతడు చేసిన నేరం. ఆ నేరానికే ఈ కఠినశిక్ష. రాజస్థాన్‌లో అనేక సంస్థానాలు, ఠికాణా (జమీందారీల వంటి వాటిలో) పెద్ద పెద్ద దూలాలకుమధ్య రంధ్రాలను చేసిపెట్టేవారు. నేరస్తుని కాళ్ళను ఎక్కువ వెడల్పుగా సాగదీసి ఈ రంధ్రాలలో వుంచేవారు. ఈ దుర్భర స్థితిలో ఆ నేరస్తుని నాలుగు రోజులపాటు నీరు, తిండి లేకుండా వుంచేవారు. ఒక సందర్భంలో ఒక కుటుంబంలోని వారందరిని చిన్న గదిలో బంధించి, మిరపకాయల పొగను పెట్టడం జరిగింది. ఇటువంటి అమానుష శిక్షలు రాజస్థాన్ చరిత్రను పరిశీలిస్తే కోకొల్లలుగా కన్పిస్తాయి.

ఠాకూర్ సమక్షంలో లేచి నిల్చోవడం ద్వారా తన వినయాన్ని ఏ వ్యక్తి అయినా ప్రకటించకపోతే అతనికి పది చెప్పు దెబ్బలు తగిలేవి. ఠాకూరు గారి అజ్ఞ లేనిదే అస్పృశ్య కులాలకు చెందిన ఏ వ్యక్తి అయినా అయన సమక్షంలో కూర్చోవడం జరిగితే పది కొరడా దెబ్బలు అతనికి మామూలు శిక్షగా వుండేది.

బిలాయ్ గ్రామానికి చెందిన ఒక ఠాకూరు ఒక సందర్భంలో అనేకమంది విప్రులను సలసల మరుగుతున్న పాయసంలో ముంచాలని శిక్ష విధించాడు. దీనికి సంబంధించిన వివరాలు ఇవి: ఒక రోజున ఈ ఠాకూరు గుర్రంపై ప్రయాణం చేస్తుండగా దారి తప్పాడు. అక్కడ ఒక విప్రుడు కన్పిస్తే బిలాయ్‌కి దారేదని అడిగాడట. ఆ అమాయకుడు తనను ప్రశ్నిస్తున్న వ్యక్తి బిలాయ్ ఠాకూర్ అని గుర్తించక, ఠాకూర్ ఇచ్చిన పాయసాన్ని ఎప్పుడైనా నేను త్రాగానా, బిలాయ్ దారి తెలియడానికి అనివ్యంగ్యంగా జవాబిచ్చాడట. అంతే! అదే ఠాకూర్‌గారి ఆగ్రహాన్ని రెచ్చగొట్టింది. అక్కడి బ్రాహ్మణుల నందరిని అయన ప్రోగుచేసి, పెద్ద పాత్రలో సలసల మరుగుతున్న పాయసంలో ఆ అభాగ్యులను అయన పారవేయించాడట. ఠాకూర్ల అమానుష చర్యలనుగురించి ఇంకా అనేక గాథలు వున్నాయి. అయన గుర్రంపై వెడుతుంటే హుక్కా గొట్టాన్ని పట్టుకొని వెనుకపడకుండా తనవెంట పరుగెత్తుకురావాలని తన భృత్యులను ఆజ్ఞాపించేవాడట. అలా చేయలేని వ్యక్తికి శిరచ్ఛేదనమే శిక్షగా వుండేది.

ఉదయపూర్ రాణా సజ్జన్‌సింగ్ తన సోదరునే అమానుష హింసకు గురిచేసిన ఉదంతం ఒకటి వున్నది. రాజద్రోహ నేరానికి ఉదయసింగ్ తన సోదరుని లోతైన ఒక గోతిలో పడవేయించాడు. పక్షం రోజులపాటు ఆ అభాగ్యుడు ఆకలి, దప్పులతో ఆ గోతిలోనే అలమటించాడు. ఎప్పుడైనా తలయెత్తడానికి అతడు ప్రయత్నిస్తే నలువైపులనుంచి బల్లాలతో పొడవడం జరిగేది. పదిహేను రోజులపాటు నరకయాతన అనుభవించి ఆ వ్యక్తి మరణించిన అనంతరం అతని శవంతో భార్య సహగమనం చేసింది.

కొడుకును వధించిన తండ్రి

17వ శతాబ్దంలో ఉదయపూర్ పాలకుడుగా చరిత్ర ప్రసిద్ధి చెందిన రాణా రాజసింగ్ తన కన్న కొడుకునే దారుణంగా చంపించాడు. కేవలం అనుమానంపై ఈ వ్యక్తి తన కొడుకు తలను ఇనుప ఊచలతో బాదించి ముక్కచెక్కలు చేయించాడు.

రాజస్థాన్ సంస్థానాలలో ఏ వ్యక్తి అయినా పాలకుని ఆజ్ఞలను ఉల్లంఘిస్తే, అతని ఇంటిని సంస్థానాధీశుడు కొల్లగొట్టి, ఆ వ్యక్తిని తన సంస్థానంనుంచి వెళ్ళగొట్టడం సర్వసాధారణమైన శిక్షగా వుండేది. నేరస్థుని అరిచేతి వెనుకభాగంపై ఒక జానకాయను వుంచి, ఆ కాయపై ఒక మంచంకోడును అన్చడం, మంచంపై నలుగురైదుగురు వ్యక్తులు కూర్చోవడం, ఆ బాధతో శిక్షితుడు హాహాకారాలు చేస్తుంటే ఆనందించడంకూడా ఈ శిక్షలలో ఒకటిగా వుండేది.

గుర్రపు తోకకు నేరస్తుని తాడుతో కట్టి, గుర్రాన్ని పరుగెత్తించడంకూడా ఆ కాలపు శిక్షలలో ఒకటి. నేరస్తులను ఎద్దులతో, కాదున్నలతో, ఒక్కొక్కప్పుడు పెద్దపులులతో కూడా పోరాటానికి వదలడంకూడా శిక్షగా చెలామణి అయిన సందర్భాలుకూడా రాజస్థాన్ చరిత్రలో కానవస్తాయి.

రాజప్రాసాదాలలో....

జైపూర్‌ను పాలించిన ఒక రాజు కాలంలో అంతఃపురంలో వుండే స్త్రీలు అష్టకష్టాలను ఎదుర్కొనవలసి వచ్చేది. అంతఃపురంలోని స్త్రీలను శిక్షించదలచినప్పుడు వారిని మహారాణా స్త్రీలకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన విభాగానికి పంపేవారు. నరక సదృశమైన ఈ స్థలాలలో యమయాతనలు అనుభవించిన స్త్రీలలో కొందరు ఇంకా సజీవంగనే వున్నారు. వారి విషాద గాథలను వింటూంటే హృదయం ద్రవించుకుపోతుంది. ఈ ప్రత్యేక విభాగాలలో వుండే కొజ్జాలు వీరిని తీవ్రంగా హింసించి, అవమానించేవారు. రాజు పిలిచినప్పుడు వెళ్ళి, అయన పాశవిక వాంఛను తీర్చకపోతే వారిని గుర్రాలచేత తన్నించేవారు. ఈ హింసాకాండను భరించలేక ఇద్దరు వర్దా స్త్రీలు ఒకసారి హరిద్వారంలో గంగలో దూకగా, వారిని రక్షించి తీసుకునివచ్చి మరింత హింసకు గురిచేయడం జరిగింది. రాజప్రాసాదాలలో పనిచేసే మగవారుకూడా ఒక్కొక్కప్పుడు హింసాకాండకు గురి అయ్యేవారు. ఎర్రగా కాల్చిన ఇనుపకడ్డీలతో వాతలు పెట్టడం కొరడాలతో కొట్టించడం, రాజప్రాసాదాలలోని భూగృహాలలో తిండి, నీళ్ళు లేకుండా అనేక రోజులపాటు మల మార్చటం సర్వసాధారణంగా జరుగుతూ వుండేవి.

స్వర్గీయ చతురసేన్ శాస్త్రి రచించిన "గోరీ" అన్న నవలలోను, రాహుల్జీ రచించిన "జనానీ డయోర్హీ" అనే పుస్తకంలోను రాజస్థాన్ సంస్థానాలలోని శిక్షలు అనేక చోట్ల వర్ణించబడ్డాయి. రాజస్థానీ పెయింటింగ్సులో కూడా ఈ శిక్షా విధానాల ఛాయలు కొల్లలుగా గోచరిస్తాయి. మహారాణి వినోదార్థం సేవకులను స్తంభాలకు కట్టి, కొరడాలతో కొట్టిస్తున్న సంఘటనకూడా ఈ చిత్రాలలో ఒకదానిలో కన్పిస్తుంది. నేరస్థులను ఫిరంగులకు కట్టి ప్రేల్చడం జరిగిన సంఘటనకూడా మరొకచిత్రంలో కన్పిస్తుంది. నేరస్తులను పాతాళబావులలోనికి త్రోస్తున్న దృశ్యంకూడా ఈ పెయింటింగులలో ఒకదానిలో కానవస్తుంది.

మూడువేల సంవత్సరాల భారతీయ శిల్పకళా విభవాన్ని తెలిపే ఒక ప్రదర్శనకు పశ్చిమ జర్మనీలోని హాంబర్గులో మేయర్ డాక్టర్ వీస్మన్ ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

బాలజ్యోతి

మామయ్య చెప్పిన కథ

పాఠశాలకు సెలవిచ్చారు. ఎండలు దంచేస్తున్నాయి. ఇంట్లోనుంచి బయటకు వెడితే వీపు చీరేస్తానన్నారు నాన్నగారు. అమ్మ వీధి తలుపువేసి లోపల తాళంవేసింది. సీతకు ఏమి చెయ్యాలో తెలియడం లేదు. పిచ్చెక్కిపోతుంది. ఒక్కచోట ఒక్కనిమిషం స్థిరంగా వుండలేదాయె, మరి!

ఆరోజు మామయ్య వస్తున్నట్టు ఉత్తరం వచ్చింది. సీత ఒక్క గెంతు గెంతింది. అవతల మామయ్య నాన్నకంటెకూడా తెలివైనవాడు. నాన్నకంటెకూడా ఎక్కువ చదువుకున్నాడు. ఏమడిగినా చెబుతాడు. ఇస్తాడు. నాన్నకో, ముక్కుమీద కోపం.

మరునాడు మామయ్య రానే వచ్చాడు. నాన్న వీపు చీరెయ్యక పోయినా, అమ్మ వీధి తలుపు బార్లా తీసివుంచినా సీత ఇక ఎక్కడికి వెళ్ళదు.

మధ్యాహ్నం అన్నం తిన్న తరువాత మామయ్య దగ్గర చేరింది కథ చెప్పమంటూ సీత. మామయ్యకు మామూలు కథలుచెప్పడం అలవాటు లేదు. అన్నీ తెలుసుకోవాలంటాడు ఆ దేశానికి రాజెవరు? ఈ దేశానికి ముఖ్య పట్టణం ఏమిటి? ఇవన్నీ సీతకు ఇదివరకు వచ్చినప్పుడు చెప్పాడు. ఈ సారి అలాటివే ఇంకా తెలుసుకోవలసినవి ఎన్నో చెబుతానన్నాడు. వినీ, మళ్ళీ అడిగినపుడు చెబితే ఒక్కొక్క చాక్లెట్ ఇస్తానన్నాడు మామయ్య.

మామయ్య ఆరోజు ఎన్నోసంగతులు చెప్పాడు. అన్నీ కొత్తవే. సీత ఎంతో శ్రద్ధతో విన్నది. మరునాడు మామయ్య ప్రశ్నలు వేస్తాడు. సీత జవాబు చెప్పాలి. అప్పుడే చాక్లెట్లు.

మరునాడు మధ్యాహ్నం మామయ్య దగ్గర సీత చేరింది.

"మామయ్యా! నువ్వు ఏమిఅడిగినా అడుగు అన్నీ చెబుతాను చూసుకో" అంది సీత

"అయితే కాచుకో" అని మామయ్య "ఇప్పుడు మన ఇల్లు వుందికదా! "మీ ఇల్లు ఎక్కడ" అని ఎవరైనా అడిగితే ఇంటి నంబరు, వీధిపేరు చెబుతావు గదా, ఇప్పుడు నేను కొంతమంది పేర్లు చెబుతాను వాళ్ళు ఎక్కడుంటారో చెప్పాలి" అన్నాడు.

"ఓ. యస్." అంది సీత.

"మన దేశానికి ప్రధానమంత్రి ఇందిరా గాంధి కదా! ఇంగ్లండ్‌కు ఎవరు"

"విల్సన్"

"ఇంగ్లండు ప్రధానమంత్రి ఎక్కడ వుంటాడు?"

"మరేమో, లండన్‌లో 10, డౌనింగ్ వీధిలో వుంటాడు"

"మన దేశానికి రాధాకృష్ణన్ ప్రెసిడెంట్ గదా. అమెరికాకు ఎవరు"

"కెనెడీ" అని చటుక్కున చెప్పింది సీత.

"ఒక చాక్లెటు పోయింది. సరిగ్గా చెప్పు సీతా" అని మామయ్య అడిగాడు.

"ఆ మర్చిపోయాను జాన్సన్"

"జాన్సన్ ఎక్కడ వుంటాడు"

"వైట్ హౌస్‌లో"

"బ్రిటన్ ఎలిజబెత్ రాణి ఎక్కడ వుంటుంది"

"బకింగ్‌హామ్ భవనంలో"

"సరే మన దేశానికి క్రైస్తవుల కందరికీ పెద్దఅయిన ఒకరు వచ్చారు. అదెవరో చెప్పగలవా" అని మామయ్య అడిగాడు.

"ఓ, పోప్. బొంబాయి వచ్చాడు" అంది సీత.

"పోప్ ఎక్కడ వుంటాడో తెలుసా సీతా"

"ఇటలీలో రోమ్ దగ్గర వాటికన్ అనే వూర్లో వుంటాడు, మామయ్యా"

"ఇప్పుడు మనకు ఒంట్లో బాగా లేకపోతే డాక్టరు దగ్గరకి వెడతాము గదా. లండన్‌లో ఒక వీధి డాక్టర్లకు ప్రసిద్ధి. ఆ వీధి ఏమిటో చెప్పు"

"అప్పుడే మర్చిపోయాననుకొన్నావా? హార్లీవీధి." అని సీత అడిగిందే తడవుగా చెప్పింది.

"నువ్వు ఎప్పుడైనా డిటెక్టివ్ పుస్తకాలు చదివావా? ఇంగ్లీషులో ఆర్థర్ కానన్ డాయిల్ అనే ఆయన బోలెడు డిటెక్టివ్ కథలు వ్రాశాడు. అయన పుస్తకాలలోని డిటెక్టివ్ పేరు షెర్లాక్ హోమ్స్. షెర్లాక్ హోమ్స్ ఎక్కడ వుండేవాడని కానన్ డాయిల్ వ్రాశాడో తెలుసా?"

"పో మామయ్యా నువ్వసలు నిన్న చెప్పలేదు. చెప్పనిది అడిగి చెప్పమంటే ఎలా?"

"సారీ, నిజా షెర్లాక్ హోమ్స్ బేకర్ వీధిలో వుంటాడని కానన్ డాయిల్ వ్రాశాడు" అని మామయ్య "మనం బోలెడు పత్రికలు చదువుతుంటాం కదా: రోజూ వచ్చే వార్తా పత్రికలలో అన్ని సంగతులు తెలుస్తాయి. చాలా వార్తాపత్రికల ఆఫీసులు లండన్‌లో ఒకే వీధిలోనే వున్నాయి. ఆ వీధి పేరేమిటో చెప్పు చూద్దాం." అడిగాడు.

"ఫ్లీట్ స్ట్రీట్" అని సీత వెంటనే జవాబు చెప్పింది.

సీత అన్నీ మరచిపోకుండా చెప్పేసరికి మామయ్య ఆశ్చర్యపోయాడు. ఆ తర్వాత కొద్దిరోజులకు వెళ్ళిపోయేటప్పుడు ఒకచాక్లెటు పెట్టె కాకుండా "బుక్ ఆఫ్ జనరల్ నాలెడ్జి" అనేపెద్ద బొమ్మలపుస్తకం సీతకు మామయ్య ప్రెజెంట్ చేశాడు. ఆ పుస్తకం సీత చదువుతూ వుంటుంది. ఇప్పుడు నాన్న వీపు చీరెయ్యడమూ లేదు. అమ్మ వీధి తలుపు తాళం వెయ్యడమూ లేదు.

—తాజీ ప్రసాద్

నెహ్రూ ప్రభావం

(3వ పేజీ తరువాయి)

గురించి నేను ప్రస్తావించ దలచుకున్నాను. మనలను విడనాడివెళ్ళిన నాయకుల పట్ల గౌరవాభిమానాల సూచకంగా స్మారక చిహ్నాలను నిర్మించడం మనకు అలవాటు అయింది. ఈ సందర్భంలో మన ప్రజల పరిస్థితిని అభివృద్ధి చేయడాన్ని మించిన శ్రీ నెహ్రూ స్మారక చిహ్నం లేదని నా అభిప్రాయం. కేవలం ఆరోగ్య, విద్యారంగాలలో వారికి సౌకర్యాలు కల్పించినంత మాత్రాన చాలదు. ప్రతి బాలునికి, బాలికకు తిండి, బట్ట, నివాస సౌకర్యం కల్పించాలి. జాతి, మత, కుల విచక్షణ లేకుండా పేదవారైన బాల బాలిక లందరికి ఎంత హెచ్చుగా బాలమందిర్‌లను నిర్మిస్తే శ్రీ నెహ్రూ ఆత్మ అంతగా ఆనందిస్తుంది. మన దేశంలో గ్రామాలే ఎక్కువైనందున, వాటిలో హెచ్చుభాగం పేదరికంతో క్రుంగుతున్నందున ఈ బాలమందిర్‌లను గ్రామాలలో ఎంత హెచ్చుగా నిర్మిస్తే శ్రీ నెహ్రూ ఆత్మ అంత అధికంగా సంతోషిస్తుంది.

నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి బలిష్ఠ శరీరకంగాను, మానసికంగాను, నైతికంగాను అభివృద్ధిచెందేటట్టు చూడడం ప్రభుత్వ కర్తవ్యం.

జవహర్‌లాల్ ఆత్మ అనేక శతాబ్దాల వరకు నూతన జాతిని ఉత్తేజపరచి, ప్రగతి మార్గంలో నడిపించుగాక!

కేరళలో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షాఫలితాలు

గవర్నర్ అసంతృప్తి

త్రివేండ్రం, జూన్ 4 .... కేరళ రాష్ట్రంలో ఈ ఏడాది ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్ష ఫలితాలు తనకు దిగ్భ్రమ కలిగించినవని రాష్ట్ర గవర్నర్ శ్రీ భగవాన్ సాహే మొన్న పేర్కొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపుదలకు తీసికొనవలసిన చర్యలను పరిశీలించడానికై విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ రంగంపట్ల ఆసక్తిగల ఇతరుల సహకారాన్ని ఏర్పాటుచేయాలని ప్రభుత్వం సంకల్పించినట్లు ఆయన వెల్లడించారు.

ఈ ఏడాది ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షకు 1,73,805 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో నూటికి 37.3 వంతులు మంది మాత్రమే కృతార్థులయ్యారు.

అంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్
మీ వ్యక్తిగత రవాణా అవసరాలకు ఈ క్రింది నెంబర్లకు ఫోను చేయండి.
డయల్: 30171 - ఎక్స్‌టెన్షన్ ...3 (ఆఫీస్ పనిచేసే వేళలలో) ఆఫీస్ పనిచేయని వేళలలో 30172 కు
అద్దె రేట్లు
మూడు టూరిస్టు కార్లకు: మైలుకు 50 పైసలు. కారు వినియోగించుకొనడానికి కనీసపు ఛార్జీ రోజుకు కారుకు 50 రూపాయలు.
మూడు సిటీ టూరిస్టు కార్లకు: మైలుకు 50 పైసలు. నిలుపు ఛార్జీలు అయిదు నిమిషాలకు 13 పైసలు, పార్కింగుకు 13 పైసలు ఛార్జీలను కారు గ్యారేజీలో బయలుదేరినప్పటి నుంచి తిరిగి గ్యారేజీలో చేరేవరకు వసూలు చేస్తారు.

సెంట్రల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్
సరిస్కా & బర్వాహ
ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డిప్లొమా మరియు సర్టిఫికెట్ కోర్స్

ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డిప్లొమా మరియు సర్టిఫికెట్ కోర్సులలో సరిస్కా (రాజస్థాన్) మరియు బర్వాహ (మధ్యప్రదేశ్) లలోగల కేంద్ర శిక్షణా సంస్థలలో శిక్షణ పొందుటకు కేంద్రపాలిత ప్రాంతాలు మరియు రాష్ట్ర ప్రభుత్వాలచే 800 మంది అభ్యర్థులు పంపబడ్డారు. ఈ అన్ని కోర్సులలోనూ రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాలకు కొన్ని సీట్లు రిజర్వు చేయబడినవి.

ఈ కోర్సుల కాలపరిమితి తొమ్మిది మాసములు. 1966 జూలై నెల నుంచి కోర్సులు ప్రారంభమవుతాయి. కోర్సులలో ప్రవేశించిన అభ్యర్థులకు అన్నికలిపి నెలకు ఒక్కొక్క అభ్యర్థికి రు. 85 లు స్టయిపెండ్ కేంద్ర ప్రభుత్వం నుంచి ఇవ్వబడుతుంది. అడ్వర్‌టైజ్‌మెంట్ ద్వారాగాని లేక ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ద్వారాగాని రిజిస్టర్ అయిన దరఖాస్తుదారుల నుంచి రాష్ట్ర ప్రభుత్వ / పాలిత ప్రాంతాల విద్యాశాఖలు అభ్యర్థులను సెలక్టు చేస్తాయి.

కోర్సులలో ప్రవేశమునకు వయోపరిమితి 17 నుంచి 25 సంవత్సరముల లోపు. సర్టిఫికేట్ కోర్సులకు కనీస విద్యార్హత మెట్రిక్యులేషన్, డిప్లొమా కోర్సులకు ఒక విశ్వవిద్యాలయపు డిగ్రీ. నిర్ణయించబడిన ఆరోగ్యస్థాయి, శారీరక దారుఢ్యం తప్పక కలిగియుండవలెను. గేమ్సులో మరియు స్పోర్ట్సులో లేక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నట్టుగా, లేక ఉత్సాహమున్నట్టుగా చూపే ధృవీకరణ పత్రాలు సెలక్షన్ జరిగే సమయానికి తీసుకురావలెను. విద్యార్థులందరూ తప్పనిసరిగా ఇన్‌స్టిట్యూట్ క్యాంపస్‌లో నివసించాలి.

అభ్యర్థులు శిక్షణ పూర్తిచేయగానే, సెకండరీ స్కూల్సులో నేషనల్ ఫిట్‌నెస్ కోర్స్ టీచర్లుగా సంబంధిత అధికారులచే నియమింపబడవచ్చును.

ఉత్సాహవంతులైన అభ్యర్థులు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలనుంచిగాని లేదా రాష్ట్ర విద్యాశాఖల నుంచిగాని పూర్తి సమాచారాన్ని పొందవచ్చును. అభ్యర్థుల నుంచి దీనిపై ఉత్తర ప్రత్యుత్తరములు నేషనల్ ఫిట్‌నెస్ కోర్స్ డైరెక్టరేట్ చే హర్షించబడవు.

నేషనల్ ఫిట్‌నెస్ కోర్స్ డైరెక్టరేట్, మినిస్ట్రి ఆఫ్
ఎడ్యుకేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా
DA 66/161

ప్రసవించేదాకా
ప్రెగ్నటోన్ (రిజిస్టర్డు) ఉపయోగము.
ప్రథమ మాసముల వేవిళ్ళ బాధలు, మధ్య మాసముల అకాల గర్భస్రావ భయము, నీరసము, దడ, తర్వాత మాసముల నీరుపాటు, రక్తక్షీణము వీటినుంచి గర్భిణీ స్త్రీలను రక్షించును. సుఖప్రసవమునకు అనుకూలించును.
అన్ని మందుల షాపులలో దొరకును.
ఔషధి ఫార్మస్యూటికల్స్, గుడివాడ.

ఉత్తమ చికిత్స
ఏకారణముల చేతనైనా దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే 15 పైసల స్టాంపుతో మమ్ము సంప్రదించండి:
డా. ఎ. పూర్ణచంద్రరావు,
N.D.F.N.F.U. (Ceylon) R.A.M.P.
సెక్సు స్పెషలిస్టు
P.W.D.క్వార్టర్సువద్ద, మ్యూజియంరోడ్డు,
గవర్నరుపేట. విజయవాడ-2.

వర్గీకృత ప్రకటన
పాలసీ పోయినది
లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మచిలీపట్నం డివిజను (ది హిందూస్థాన్ ఐడియల్ ఇన్సూరెన్సు కంపెనీ)వారిచే జారీచేయబడిన నెం. 14378 (శ్రీ యరమ గోపాలరెడ్డిగారి జీ తముపై ఇన్సూరు చేయబడిన పాలసీ పోయినది. నేటినుండి పదిరోజుల లోపు అభ్యంతరములు మాకు చేరకపోయినచో [illegible] డూప్లికేట్ పాలసీ జారీ చేయబడునని [illegible] తెలియజేయుచున్నది.
డివిజనల్ మేనేజరు,
మచిలీపట్నం.

NEKO
THE ORIGINAL
Germicidal Soap
PARKE-DAVIS

చర్మపు అంటువ్యాధులు
నికో సబ్బు మీ చర్మమును పరిశుభ్రముగా ఆరోగ్యవంతముగా వుంచుటయేగాక పెక్కువిధముల చర్మపు అంటురోగములను నిరోధించును. నికో సబ్బు రుద్దుకొని స్నానము చేస్తే అది శరీర దుర్గంధమును లేకుండా చేస్తుంది.
నికో
క్రిమిసంహారక సబ్బు
పార్క్-డేవిస్ ఉత్పత్తి
NAS 5516b

ది ఆంధ్ర సిమెంట్ కంపెనీ లిమిటెడ్
మద్రాసు
షేర్ హోల్డర్లకు నోటీసు

1965 డిసెంబరు 31వ తేదీ సంవత్సరాంతానికి, ఆడిట్ అయిన లెక్కలను, డైరెక్టర్ల నివేదికను ఆమోదించడానికి, డివిడెండును ప్రకటించడానికి, డైరెక్టర్లను ఎన్నుకోడానికి, ఆడిటర్లను నియమించడానికి, ప్రత్యేక వ్యాపారం నిర్వహించడానికి ది ఆంధ్ర సిమెంట్ కంపెనీ లిమిటెడ్ షేర్‌హోల్డర్ల 29వ వార్షిక సర్వసభ్య సమావేశం, కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీసు మౌంట్‌రోడ్ 92, మద్రాసు 6 లో 1966 జూన్ 29వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు జరుగునని ఇదిమూలముగా తెలియజేయడమైనది.

సభ్యులందరకు వ్యక్తిగతంగా పంపించిన నోటీసులలో పై సమావేశం [illegible] వివరములు గలవు.

ప్రకటించబడిన డివిడెండు 1966 జూన్ 29వ తేదీనుంచి చెల్లించబడతాయి.

ప్రతిసభ్యు సమావేశానికి హాజరయి, వోటు చేయుటకు అర్హులు. లేక తన బదులుగా హాజరైనా సమావేశానికి ప్రాక్సీ నియమించవచ్చును, ఆ వ్యక్తి సభ్యుడై వుండవలసినవసరంలేదు.

సభ్యుల రిజిస్టర్ (ఈక్విటీ మరియు ప్రిఫరెన్స్) 1966 జూన్ 15వ తేదీ నుండి, 1966 జూన్ 21వ తేదీ వరకూ (రెండు రోజులతోసహా) మూసివుంచబడుతుంది.

(డైరెక్టర్ల బోర్డ్ ఉత్తర్వుతో)
ది ఆంధ్ర సిమెంట్ కంపెనీ లిమిటెడ్,
మద్రాసు, వి. రామకృష్ణ,
ది 4.6.66. ఛైర్మన్.

వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగి
ఎట్టి లేబిలు
జలుబును ఎదుర్కోండి

మామూలుదని భావించే జలుబు మీలోని రోగమును ఎదుర్కొనే శక్తిని పోగొట్టుతుంది, దేహమును బలహీనపరచి రోగములు కలిగే అవకాశమును కలిగిస్తుంది. వాటర్‌బరీస్ కాంపౌండ్‌యొక్క విశిష్టమైన త్రివిధ క్రియ ఉపశమనమును కలిగిస్తుంది, మళ్లీ సత్తువనిస్తుంది మరియు రోగనిరోధక శక్తినిహెచ్చుచేస్తుంది. దానిలోని చురుకుగా పనిచేసే క్రియోసోట్ మరియు గయెకోల్ జలుబునుండి ఉపశమనము కలిగించును; దానిలో చేరే ఇనుమయొక్క సత్తువ మరియు బలవర్థక పదార్థములు, మాల్ట్ మరియు ప్లీహ సారములు ఆకలిని పుట్టించును, కోల్పోయిన శక్తిని భర్తీచేయును, రోగము మళ్లీ రాకుండా ఉండేలా రోగనిరోధక శక్తిని కలిగించును.
ఏ శీతోష్ణస్థితిలోనైనా రోగనిరోధక శక్తికి ఎట్టి లేబిలుగల వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి.





వాటర్‌బరీస్ కాంపౌండ్‌లోగల క్రియోసోట్ మరియు గయెకోల్ కఫమును విరిచి ఉమ్మిలో పోయేటట్లు చేయును మరియు దగ్గును అణచును. అవి ఊపిరితిత్తులను శుభ్రపరచును, దగ్గు, జలుబు, ఉబ్బసపు అసౌఖ్యము, శ్వాసనాళపు అస్వస్థతలను పోగొట్టుటలో సహకరించును మరియు రోగములు మళ్లీ రాకుండా చేయును.

వాటర్‌బరీస్ కాంపౌండ్
దగ్గు, జలుబు, శ్వాసనాళపు అస్వస్థతలు, ఉబ్బసపు అసౌఖ్యములను
నివారించుటకు శక్తిని కలిగించును
వార్నర్-హిందూస్థాన్ లిమిటెడ్, బొంబాయి